
తేనెటీగల దాడిలో 30మందికి గాయాలు 7

సాంస్కృతిక నగరి 'గ్రేటర్' కావాలి

● మహాసభ సమావేశంలో సీఎం సిద్దరామయ్య



కృష్ణా నదిపై నిర్మించిన డ్యామ్

జఠిలం

● జలవనరుల విభాగాన్ని వెంటాడుతున్న కేసులు
● 56వేలకుపైగా పెండింగ్
● భూస్వాధీనం, పరిహార చెల్లింపులే అధికం

బెంగళూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఒకప్రాంతం అభివృద్ధి సాధించాలంటే సమగ్రమైన రోడ్లు, తాగునీరు, సాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో ప్రాజెక్టు నిర్మించాలంటే వేలాది హెక్టార్లను సైతం అధికారులు సునాయాసంగా స్వాధీనం చేసుకునేవారు. ఇలా చారిత్రాత్మకమైన జలవనరుల ప్రాజెక్టులు సులభతరంగా నిర్మించారు. నిర్మాణదశలో స్థానికుల ప్రోత్సాహంగా కూడా కలసి వచ్చేది. ఇదంతా గతం. ప్రస్తుతం ఓ చిన్నకాలువ తవ్వాలన్నా ప్రభుత్వం తల్లడిల్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి ప్రధానంగా పలు కారణాలు ఉన్నాయి. ఒకప్పుడు సాగుభూమి అందుబాటులోకి వస్తుందని, ప్రాజెక్టులు నిర్మిస్తే పంటలసాగుతోపాటు ఇతరత్రా ఉపాధి లభిస్తుందని భావించేవారు. పైగా తక్కువమందికి ఎక్కువభూమి ఉండేది. రెండు మూడు తరాలు మారేసరికి ఉన్నభూమిలో వారసులు పెరిగారు. వలసలు వెళ్లినా పల్లెలో భూమి విక్రయించేందుకు ముందుకు రావడం లేదు. పైగా పదులనుంచి వందల ఎకరాల భూమి ఉండేవారు తక్కువయ్యారు. ఇలా ప్రాజెక్టు నిర్మించాలంటే ముంపు ప్రాంతానికి పరిహారం ఇస్తామని, మరో ప్రత్యామ్నాయం లేదని, అన్ని సౌకర్యాలతో ఇళ్లు నిర్మించుకునే వెసలుబాటు కల్పిస్తామని భరోసా ఇస్తున్నారు. కానీ ప్రాజెక్టులు నిర్మించిన తర్వాత పంట కాలువలు ఇతరత్రా అవసరాలకు భూమి లభించడమే కష్టమవుతోంది. కేసులు వేసుకుని పరిహారం పెంచుకోవడంతోపాటు మాకు భూమి ముఖ్యమని వాదిస్తున్నారు. ఈ పరిణామంతో ప్రభుత్వం జలవనరుల ప్రాజెక్టుల నిర్మాణం ఎలా ఉన్నా కేసులతో తల్లడిల్లుతున్నారు. రాష్ట్రంలో జలవనరులకు సంబంధించి ఏకంగా 56వేలకుపైగా కేసులు ఉన్నాయంటే వాటి పర్యవేక్షణ, ఫీజులకు ఎంతమేర చెల్లించాల్సి వస్తుందో అర్థం చేసుకోవచ్చు.

తెగని కృష్ణా భూవివాదం

● కృష్ణ ఎగువ మూడో విడత ప్రాజెక్టు భూస్వాధీనానికి వివిధ కోర్టులలో వేసిన కేసులకు సంబంధించిన దావాలు అడ్డంకిగా మారుతున్నాయి. జలవనరుల శాఖ పరిధిలో 4 సాగునీటి మండలులకు కేసుల పర్యవేక్షణ కీలకమవుతోంది. భూ యజమానులు కోర్టులలో పిటిషన్‌లు దాఖలు చేస్తున్నవాటికి సకాలంలో కోర్టులు నిర్దేశించి వివరాలను పొందుపరచడంలో అధికారుల నిర్లక్ష్యం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. భూస్వాధీన పరిహారం వివాదాలకు సంబంధించి 2013లో ప్రవేశపెట్టిన భూస్వాధీన చట్టం ప్రకారం 120 రోజులలోగా అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ కొన్ని వివాదాలలో కృష్ణభాగ్య జలనిగమ అధికారులు తీవ్రమైన జాప్యం చేస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. ఉన్నతన్యాయస్థానానికి వెళ్లే విషయంలో వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. భూస్వాధీన అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేసిన అంశాలు కూడా ఉన్నాయి. గడువులోగా అప్పీల్‌కు వెళ్లి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాజెక్టును కోర్టుముందు వివరించాల్సి ఉంటుంది. వివిధ కోర్టులలో ప్రభుత్వం తరఫున వివాదాలు పరిష్కారం కంటే కొట్టివేసిన కేసులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. తద్వారా ప్రాజెక్టు అంచనా వ్యయం సవరించాల్సి వస్తోంది. పరోక్షంగా ఆర్థిక భారం పెరుగుతోంది.

పరిహారం కేసుల్లో పెరిగిన రాజకీయ జోక్యం

భూపరిహారం అందించే కొన్ని దావాలకు సంబంధించి అప్పీల్ చేయడంలో జాప్యం కారణంగా మండలుల న్యాయవాదులను ప్యానెల్‌నుంచి పక్కకకు తప్పించిన సందర్భాలు ఉన్నాయి. దీంతో కోర్టు కేసులను పరిణామకారిగా నిర్వహించి ఎప్పటికప్పుడు అప్పీల్ దాఖలు చేయడం వాయిదాలకు వెళ్లి వాదనలు వినిపించడం వంటి విధానాన్ని సాంకేతిక రూపంలోనూ తీసుకురావాలని జలవనరులశాఖ భావిస్తోంది. ప్రతివాదులు చేసిన ఆరోపణలకు బోర్డులు ఇంప్లీడ్ అయ్యేందుకు చొరవ చూపాల్సి ఉంది. వివిధ కోర్టుల్లో కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు జలవనరులశాఖ ఆసక్తి చూపుతోంది. అయితే జలవనరుల మండలిలో భూస్వాధీన అధికారి పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఒక్కో అధికారికి రెండు మూడు విభాగాలను అదనపు బాధ్యతలుగా కట్టబెడుతున్నారు. ఉన్నతాధికారుల కొరత కూడా కొన్ని కేసుల్లో అప్పీల్‌కు జాప్యంగా మారుతోంది. జలవనరుల బోర్డులు, ప్రభుత్వ న్యాయవాదుల ద్వారా కోర్టులలో అప్పీల్ పత్రాలను సమర్పించడం, వాదనలు వినిపించడానికి అవసరమైన పత్రాలు, సమాచారం సమకూర్చేందుకు ప్రభుత్వం, బోర్డుల తరఫున చర్యలు చేపట్టాల్సి ఉంది.



అమలు కాని భూస్వాధీన చట్టాలు

ఏకరూపంగా 2013లో తీసుకొచ్చిన భూస్వాధీన చట్టం అన్వయించడం లేదు. నగరాలు, పట్టణాలు గ్రామీణ మార్గసూచనలే వ్యత్యాసంగా ఉంటున్నాయి. ప్రభుత్వం నుంచి అత్యధిక పరిహారం కోసం కుట్రలు సాగుతున్నాయి. రాజకీయ ఆసక్తి ప్రతిదశలోనూ కొట్టొచ్చినట్టు ఉంది. భూమి సర్వేకు డ్రోన్‌లు, స్వాధీన ప్రక్రియకు సాంకేతికతను వినియోగించుకోవాల్సి ఉంది. తమ ప్రాబల్యం చాటుకునేందుకు అధికారులను తరచూ బదిలీ చేస్తుండడం కూడా సమస్యగా మారుతోంది. ఆర్థిక, సాంకేతిక పరిపాలనా వ్యవహారాల విభాగాల మధ్య సమన్వయం కొరవడింది.

రాజకీయ ప్రమేయాలు, అంతర్గత ఒప్పందాలు, భిన్నమైన చట్టాల వంటివి మార్గదర్శకాలతో సంబంధం లేకుండా ధరల్లో వ్యత్యాసం, భూస్వాధీన ప్రక్రియ మందగతి వంటి కారణాలతో ప్రభుత్వ పథకాలు ప్రత్యేకించి జలవనరుల విభాగంలో భూ పరిహారం మొత్తం నిర్ణయించడం సవాల్‌గా మారుతోంది.

వివిధ దశలలో కొట్టేసిన, అప్పీల్‌కు వెళ్లిన కేసుల్లో జలవనరుల విభాగానికి సంబంధించి వివిధ కోర్టుల్లో 1965 కేసులు కొట్టేశారు. 1732 అప్పీల్‌కు వెళ్లాయి. 120 రోజుల తర్వాత అప్పీల్‌కు వెళ్లిన కేసులు 2,173 ఉన్నాయి. చిన్ననీటిపారుదల విభాగంలో 164 కేసులు కొట్టివేయగా 86 కేసులు అప్పీల్ దశలో ఉన్నాయి.



ధరలపై రైతుల విముఖత

మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పరిశ్రమలు, భారీ, చిన్నతరహా నీటి ప్రాజెక్టులకు భూవివాదాలు చక్రవ్యూహంగా మారుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం ఈ కేసులను పరిష్కరించేందుకు తంటాలు పడాల్సి వస్తోంది. ప్రత్యేకించి జలవనరుల విభాగంలోనే అధిక కేసులున్నాయి. విద్య, విద్యుత్, వైద్య, ఆరోగ్య, రాష్ట్ర, జాతీయ రహదారులకు అవసరమైన భూస్వాధీనం, పరిహారం నిర్ణయించడం ప్రభుత్వానికి సవాలుగా మారుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూములు ఇచ్చేందుకు రైతులు ఇష్టపడడం లేదు. దీంతో పరిహారం పెంచాలని కోర్టులను ఆశ్రయిస్తున్నారు.

జల వివాదంపై కోర్టులో కేసులు

శాఖ	సుప్రీంకోర్టు	హైకోర్టు	జిల్లా కోర్టులు	మొత్తం
హోంశాఖ	-	3	5	8
వాణిజ్య, పారిశ్రామిక	14	44	1,324	1,382
జలవనరులు	1824	17,252	37409	56,525
చిన్ననీటిపారుదల	86	80	719	885
విద్యుత్	4	11	11	26
పశుసంవర్ధక	-	1	-	1
మొత్తం	1986	17,391	39,468	58,827

మండలి పేరు	సుప్రీం	హైకోర్టు	జిల్లాకోర్టు	మొత్తం
కర్ణాటక నీరావరి నిగమ లిమిటెడ్	1465	8065	11386	20916
కృష్ణభాగ్య జలనిగమ లిమిటెడ్	389	8820	19957	29176
కావేరి నీరావరి నిగమ లిమిటెడ్	0	272	3458	3730
విశ్వేశ్వరయ్య జలనిగమ లిమిటెడ్	0	95	2608	2703
మొత్తం	1864	17252	37409	56525



యాదగిరి జిల్లాలో ఢీకొన్న లారీలు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

● యాదగిరి జిల్లాలో రెండు లారీలు ఢీకొని ఇద్దరు..
● బళ్లారి జిల్లాలో రెండు బైక్‌లు ఢీకొని ఒకరు..

రాయచూరు, బళ్లారి రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రెండు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. యాదగిరి జిల్లా సరిహద్దు కడేచూర్ ఎన్‌హెచ్-150 రోడ్డు వద్ద శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో లారీల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. లారీలు వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఒకరు అళందకు చెందిన ఇస్మాయిల్ అలావుద్దీన్(50) కాగా మరొకరు అక్కలకోటకు చెందిన ఖాసీం మహెబూబ్ శేక్(43) ఉన్నారు. సంఘటన స్థలాన్ని యాదగిరి ఎస్పీ పృథ్వి శంకర్ పరిశీలించారు. సంఘటనకు సంబంధించి సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కాగా, బళ్లారి తాలుకాలోని మోకా పోలీస్‌స్టేషన్ పరిధిలో గల జాలిబెంచి క్రాస్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఆదివారం సాయంత్రం జాలిబెంచి గ్రామానికి చెందిన శేఖర్(40) బళ్లారికి పనులపై వెళ్లి వెనుదిరిగి వస్తుండగా క్రాస్ వద్ద కొర్లగుంది వైపు నుంచి వచ్చిన మరోబైక్ ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ శేఖర్‌ను బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శేఖర్‌కు భార్య పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మోకాపోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన మరో ఇద్దరు కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడింది

● మంచి చిత్రాలు తీసి రాయితీ పొందాలన్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య ● ఉత్తమ నటీనటులకు వార్షిక రాష్ట్ర సినిమా పురస్కారాల ప్రదానం



మాట్లాడుతున్న సీఎం

బెంగళూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కేవలం సబ్సిడీలకోసం సినిమా తీయవద్దని, ఇటీవల సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడిందని, మంచి సినిమాలు తీసి రాయితీ పొందాలని సీఎం సిద్దరామయ్య పిలుపునిచ్చారు. ఇకపై ప్రతి ఏడాది సినిమా పురస్కారాలు ఇస్తామన్నారు. మైసూరులో సోమవారం ఏర్పాటైన 2018, 2019 వార్షిక రాష్ట్ర సినిమా పురస్కారాలు ప్రదానం చేశారు. సీఎం మాట్లాడుతూ కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ వెండితెరపైన మాత్రమే కాక నిజజీవితంలోనూ విలువలు పాటించారన్నారు. ఈ కారణంగానే నేటికీ ఆయన ప్రజల హృదయాలలో ఉన్నారన్నారు. సినిమా అత్యంత ప్రభావమైన మాధ్యమమని సమాజంపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. ఈ కారణంగా సినిమాతారలు తెరపై మాత్రమే కాకుండా నిజజీవితంలోనూ అంతే విలువలతో ఉండాలని అభిలషించారు. సమాజాన్ని తీర్చేటటువంటి సినిమాలు ఎక్కువగా రావాలన్నారు. తమ ప్రభుత్వం కన్నడ సినిమారంగానికి ఆరోగ్యకరమైన ప్రగతికి మద్దతు ఇస్తోందన్నారు. మంచి సినిమాలు తీసి ప్రజలు మెచ్చేలా ఉండాలని తద్వారా రాయితీ ఇచ్చినదానికి సార్థకత లభిస్తుందన్నారు. బకాయిపడ్డ అన్ని సంవత్సరాల సబ్సిడీని ఒకేసారి విడుదల చేస్తామన్నారు. మైసూరులో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఫిలింసిటీ రూపొందించేందుకు 160 ఎకరాల స్థలాన్ని సమాచారశాఖకు అప్పగించామన్నారు. రెండు నెలల్లో చట్టప్రక్రియ పూర్తి చేసి ఫిలింసిటీ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఆయా సంవత్సరాలలో సినిమా పురస్కారాలు ఇవ్వకపోవడంతో 2018 నుంచి పురస్కారాల ప్రదానం సాధ్యం కాలేదన్నారు. ఇకపై ఇలా పొరపాట్లు జరగకుండా ప్రతి ఏటా పురస్కారాలు ఇస్తామన్నారు. ఏ సంవత్సరం అవార్డులను మరుసటి ఏడాది ఇవ్వడం మాత్రమే అర్థపూర్ణం అవుతుందన్నారు. గతంలో సినిమాల సంఖ్య తక్కువగా ఉండేదని, తానుకూడా చూసినవాటినే చూసేవాడినన్నారు. ఇప్పుడు లెక్కకు మిక్కిలి సినిమాలు వస్తున్నాయని, అయితే సామాజిక స్పృహ, నాణ్యత తక్కువగా ఉన్నాయని అందుకే సినిమాలు చూసేది తగ్గించానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహదేవప్ప పాల్గొన్నారు.



పురస్కారాలు అందజేస్తున్న సీఎం

నీరున్నా నిర్లక్ష్యమా..?

● తుంగభద్ర బోర్డు అధికారులపై రైతుల ఆగ్రహం
● క్రస్ట్ గేట్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపాటు ● కంప్లిలో భారీ నిరసన



కంప్లి అంబేడ్కర్ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించిన రైతులు

కలుషితమవుతున్న చెరువులు

పట్టించుకోని అధికారులు 6

ఆంధ్రా రుచులకు నందన పెట్టింది పేరు

● సింగసంద్రలో 29వ శాఖ ప్రారంభోత్సవంలో మంత్రి రామలింగారెడ్డి

బెంగళూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రుచులంటే అందరూ ఇష్టపడతారని, బెంగళూరులో ప్రతిచోటా నందన ప్యాలెస్‌లు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాయని మంత్రి రామలింగారెడ్డి అన్నారు. సోమవారం సింగసంద్రలో నందన ప్యాలెస్ 29వశాఖను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ఎన్నో హోటళ్లు ఉన్నాయని అయితే నందన నాణ్యతకు, రుచుల విషయంలో రాజీలేకుండా కొనసాగిస్తోందన్నారు. నందన ప్యాలెస్ చైర్మన్, ఎండీ డాక్టర్ ఆర్ రవిచందర్ మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకం, వారి మద్దతుతోనే తమ శాఖల విస్తరణ సాధ్యమవుతోందన్నారు. 1989 నుంచి ఆంధ్రశైలి రుచులు అందిస్తున్నామన్నారు. శాకాహార, మాంసాహార రుచులు తమ ప్రత్యేకమన్నారు. కుటుంబ సమేతంగా ఆంధ్రశైలి భోజనాలు ఆరగించవచ్చునన్నారు. సంప్రదాయవిధానాలతో తయారు చేసిన మసాలాలను వినియోగిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డితోపాటు అడయార్ ఆనంద్‌భవన్ ఎండీ శ్రీనివాసరాజు, ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరసింహరాజు, సంగీత మొబైల్స్ ఎండీ సుభాష్‌చంద్ర, కర్ణాటక హోటళ్ల సంఘం అధ్యక్షుడు పీసీ రావ్, జీకేశెట్టి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి రామలింగారెడ్డి, సంస్థ ఎండీ డాక్టర్ ఆర్ రవిచందర్ తదితరులు



రిబ్బన్ కట్ చేస్తున్న మంత్రి రామలింగారెడ్డి



హంపి విరూపాక్షేశ్వరుడి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తీక సోమవారం.. మార్మోగిన శివనామం



కుమారస్వామి ఆలయంలో..

బళ్లారిరూరల్/కంప్లి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సోమవారం సందర్భంగా సండూరు కుమారస్వామి ఆలయం, విరూపాక్షేశ్వరుడి ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1626.06	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	11,953	15,140
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	11,697	14,780
నీటి నిల్వ (టీఎంసీలు)	80.00	101.77

నేడు కల్యాణోత్సవం



అలంకరణలో అమృతేశ్వరాలయం

బళ్లారిరూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : తాలుకాలోని తాళూరు రోడ్డు బాలాజీ నగర్ క్యాంపులో వున్న అమృతేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, తెప్పోత్సవం, దీపోత్సవం, మహామంగళహారతి, మహామంగళహారతి జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు నాడి, సాయంత్రం 6.30 గంటలకు శత రుద్రాభిషేక అలంకరణ, బిల్వార్చన, మహామంగళహారతి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

6న యువజనోత్సవం

హోస్పేట్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) పట్టణంలో ఈనెల 6తేదీన 2025-26 సంబంధించిన జిల్లా స్థాయి యువజనోత్సవం జరగనున్నట్లు జిల్లా పంచాయతీ, జిల్లా యంత్రాంగం, యువజన సాధికారిత, క్రీడాశాఖ, వాల్మీకి యువజన సంఘం తెలిపారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. 15 నుంచి 29 వయస్సు గల యువకులు, మహిళలు, విద్యార్థులు సంస్థల ప్రతినిధులు పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు. జానపద నృత్యం, జానపద పాట, కథా రచన, చిత్రలేఖనం, నినాద రచన తదితర పోటీలు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు.

కలుషితమవుతున్న చెరువులు

బళ్లారి గాంధీనగర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రజల జీవనాడిగా నిలుస్తున్న చెరువులు కలుషితం కావడంతో చుట్టుప్రక్కల నివాస ప్రాంతాలు పరిసరాలు కాలుష్యం కోరల్లో చిక్కుకుపోతున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విజయనగర జిల్లా పరిధిలో ప్రజల జీవనాడిగా నిలిచిన చాలావరకు కలుషితమవుతున్నాయి. కొన్ని చెరువులు గ్రామాల సమీపంలో ఉండగా, మరికొన్ని చెరువులు ఫ్యాక్టరీలకు దగ్గరగా ఉండడంతో ఫ్యాక్టరీల కలుషిత పదార్థాలు నేరుగా చెరువుల్లోకి వదులుతున్న కారణంగా చెరువలో ఉన్న జలచరాలు మృతిచెందుతుండగా, చెరువు నీటి తాగే పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. చెరువు నీటిని వివిధ అవసరాలకు ఉపయోగిస్తున్న స్థానిక ప్రజలు కూడా వ్యాధుల బారిన పడుతున్నారు. ఇందుకు ఉదాహరణగా జిల్లా పరిధిలో హరపనహళ్ళి తాలూకా పరిధిలో ఉన్న చెరువుల్లోకి డ్రైనేజి నీరు, వ్యర్థపదార్థాలు వచ్చి చేరుతుండంతో తాలూకా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాలూకా పరిధిలోని అరిసికెరలో ఏడువేల మంది జనసంఖ్య ఉన్న కేంద్రం. ఈ ప్రాంతంలో రెండు చెరువులు ఉండగా, 123 సర్వేనంబర్‌లో ఉన్న పెద్ద చెరువు 122 హెక్టార్ల ఆయకట్టు ప్రాంతం ఉండగా, 534 చదరపు కిలోమీటర్ల నీటి పరివాహక ప్రాంతం కలిగి ఉంది చెరువులో పెద్ద ఎత్తున నీటి చేరిక జగరడంతో 9హెక్టార్ల ప్రాంతం జలావృతమైంది. 1200 మీటర్ల పొడవు, 9.20మీటర్ల ఎత్తున్న ఈ చెరువు పురాతనమైనది కావడంతో పాటు చెరువుపై వెలసిన బసవేశ్వర దేవస్థానం ఆకర్షణగా నిలుస్తోంది. ఈ చెరువులు క్రింది భాగంలోనే బస్టాండుకు ఆనుకుని ఉన్న మరో చెరువు 20ఎకరాల్లో విస్తరించింది. ఈ చెరువు నీటిని పశువులు తాగునీటి అవసరాలకు తీరుస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో ఈ చెరువులోకి అధిక ప్రమాణంలో ప్లాస్టిక్‌తో కూడిన చెత్తాచెదారాలు నిండిపోవడంతో పశువుల తాగనీటికి కూడా పనికి రాకుండా పోతోంది. ఈ చెరువులోకి సమీపంలో ఉన్న బసాపుర, పావనపుర చుట్టుప్రక్కల ఉన్న వంకలు, వాగుల నుండి వర్షం నీరు ఈ చెరువులోకి వచ్చి చేరుతుండగా అంతే స్థాయిలో చుట్టుప్రక్కల గ్రామాల డ్రైనేజి నీరు ఇదే చెరువులోకి చేరుతున్న కారణంగా కలుషితమవుతోంది. దీంతో పాటు హరపనహళ్ళి నగరంలో పాళెగాళ్ళ కాలంలో నిర్మించిన ఏడుమెట్ల చెరువు కూడా నిర్వహణ లేక కలుషితం కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజల అవసరాలకు ఉపయోగ పడాల్సిన చెరువుల నిర్వహణ లేక పోవడంతో కాలుష్య కోరల్లో చిక్కుకున్న చెరువులకు పునర్జీవనం కల్పించే దిశలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



చెరువులో చెత్తాచెదారాలను తొలగిస్తున్న పౌరకార్మికులు

భవన నిర్మాణానికి భూమిపూజ

సిరుగుప్ప, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రూ.4.90 లక్షల వ్యయంతో సముదాయ భవనం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సిరుగుప్ప పట్టణం 26వ వార్డు బైపాస్ రోడ్డు సోనియాగాంధీ నగర్‌లో ఉరుకుంద ఈరణ్ణ ఆలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే నిధుల కింద రూ. 4.90 లక్షల వ్యయంతో సముదాయ భవన నిర్మాణ పనులను నగరసభ అధ్యక్షురాలు రేణుకమ్మ వెంకటేష్ శ్రీకారం చుట్టారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేంద్ర, బుగ్గ, వెంకటేష్, పాల్గొన్నారు.

ఎర్రితాతకు ప్రత్యేక పూజలు

బళ్లారి రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో చేళగుర్కిలో వెలసిన మహానీయుడు ఎర్రితాతకు కార్తీక మాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తాదులు పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజలకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తాదులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



అలంకరణలో ఎర్రితాత

మహిళలకు శిక్షణ ప్రారంభం



శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేఎస్‌డబ్ల్యూ ప్రతినిధులు

తోరణగల్లు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): వివిధ రంగాలలో మహిళలకు శిక్షణను జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ అధ్యక్షురాలు సంగీత జిందాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొని యువతీ యువకులు ఆర్థిక స్వావలంభన సాధించాలనే ప్రత్యేక శిక్షన ప్రారంభించామన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ సీఈవో పవిత్రకుమార్ సీఎస్ఆర్ ముఖ్యులు పెద్దన్న బిడాల, హెడ్ హై సంస్థ మురళి రావు, ది బీ అండ్ స్కిల్స్ అధికారి గోపాల్ మని, సీఎస్ఆర్ సిబ్బంది ప్రముఖులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నీరున్నా నిర్లక్ష్యమా..?

కంప్లి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : తుంగభద్ర జలాశయం నుండి ఎల్ఎల్‌సీ కాలువకు రబీ పంటకు నీరు విడుదల చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. సోమవారం ఉదయం సంగాత్రేయ పాఠశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు రైతులు ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బీవీ గౌడ మాట్లాడుతూ జలాశయంలో పుష్కలంగా నీరున్నా ఎల్‌ఎల్‌సీకి వదిలేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నారని మండిపడ్డారు. జలాశయం విషయంపై సరైన అవగాహన లేక ఇష్టం వచ్చినట్లుగా టీవీల ముందు ప్రచారాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. క్రస్ట్ గేట్ల పేరుతో నీటి విడుదలను ఆపడం సరికాదన్నారు. క్రస్ట్‌గేట్లు ఇప్పటికే తయారు చేశారని, బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఇబ్బంది పడుతున్నారన్నారు. త్వరలోనే ఐసీసీ సమావేశం మునిరాబాద్ చిన్న నీటి ప్రధాన కార్యాలయంలోనే సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అనుగుణంగా చేపట్టాలని కోరారు. జలాశయంలో 80 టీఎంసీలు నీరు నిల్వ ఉన్నాయని, 40 టీఎంసీలు నిల్వ ఉంచి క్రస్ట్ గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల పంటలకు తెగుళ్ల సోకి రైతు పూర్తిగా నష్టపోయారని, కనీసం రబీకైనా రైతులు పంటలు పండేలా చూడాలన్నారు. పట్టణ బంద్ వ్యాపారాలు నిలిచిపోయాయి. అంబేద్కర్ సర్కిల్లో ధర్నా అనంతరం తహసీల్దార్ మంజునాథ నాయక్‌కు ముఖ్యమంత్రి రాసిన మనవిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షుడు వీరేష్, నగర ఘటక అధ్యక్షులు తిమ్మప్ప నాయక, కొట్టూరు రమేష్, మురారి, గంగన్న, మంజు, నారాయణ రెడ్డి, సుధీర్, వెంకట రామరాజు, రమణయ్య, సదాశివప్ప, హేమయ్యస్వామి, దానప్ప, బసవరాజు, ఆనంద్, అమరేగౌడ, కడేమనే పంపాపతి, వీరేష్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం

హోస్పేట్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రోత్సవ వేడుకలు సోమవారం విజయనగరంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రీడారంగంలో విశేష కృషి చేసిన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో రాష్ట్ర, అంతర్‌రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలు సాధించి రాష్ట్ర గర్వకారనంగా నిలిచిన క్రీడాకారిణి విజయవాణికి జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ ప్రత్యేక సత్కారం చేసింది. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, విజయనగర జిల్లా ఇన్‌చార్జి మంత్రి బిజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఎస్ కావితా మన్నికేరి, జిల్లా పంచాయతీ సీఈఓ నాంగ్ జైన్ అక్రమ్ అలీషా, జిల్లా ఎస్పీ ఎస్ జాహ్నావి విజయవాణికి గౌరవ పురస్కారం అందజేశారు. విజయనగరాకి విజయవాణి గర్వకారణంగా నిలిచారని ఇలాంటి పురస్కారాలు మరిఎన్నో తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హుడా అధ్యక్షులు, హెచ్ఎన్ఎఫ్ ఇమామ్‌నియాజీ, కూరి శివమూర్తి, అదనపు కలెక్టర్ బాలకృష్ణ అసిస్టెంట్ కమిషనర్ వివేకానంద, ఏఎస్పీ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేయండి: మాజీ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప

సిరుగుప్ప, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రెండవ పంటకు సాగునీరు విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సిరుగుప్ప పట్టణం అతిథి గృహంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం టీబీ డ్యామ్ నీటి మట్టం 80 టీఎంసీలు వున్నాయని ఆయన తెలిపారు. గేట్లు అమర్చే ప్రొఫెసర్, ఇంజనీరు కన్నయ్య నాయుడు ఈ గేట్లను ఏర్పాటు చేసేందుకు మూడు నెలలు కాలంలో అమర్చుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వృథాగా కాలయాపన చేస్తూ ఐసీసీ సమావేశంలో సాగునీరు విడుదలపై నిర్లక్ష్య ధోరణి వహించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తాలుకాలోని రైతు వరి పంటపై ఆధారపడి వున్నారు. వరి పంట పండటం వలన రైస్‌మిల్లర్లు రన్నింగ్ కావడంతో రైతులు, కూలీ కార్మికులకు జీవనోపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, నీటి పారుదల శాఖ మంత్రులు స్పందించి నీటిని విడుదల చేయాలన్నారు. ఆలస్యం చేస్తే బళ్లారి, కొప్పాళ, రాయచూరు, విజయనగరం జిల్లాల రైతులు భారీఎత్తున పోరాటం కొనసాగిస్తామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లుల యజమానులు మాణిక్య రెడ్డి, సుబ్బయ్యశెట్టి, బసిలింగప్ప, రైతులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హలకుంది వద్ద తగ్గిన రద్దీ

బళ్లారి గాంధీనగర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): గత 15 ఏళ్ళుగా భారీ వాహనాల రాకపోకలతో బిజీగా ఉన్న హలకుంది రైల్వే లెవెల్ క్రాస్‌లో వాహనాల రద్దీ బాగా తగ్గిపోయింది. బెంగళూరు నుంచి వచ్చే వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు రైలు గేటు పడిని ప్రతి సారి గంటల తరబడి వాహనాలు రైల్వే ట్రాక్ ఇరువైపులా నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడేది. గత రెండు రోజులుగా కొత్తగా నిర్మాణమైన జాతీయ రహదారిపై రాకపోలు ప్రారంభం కావడంతో ప్రస్తుతం హలకుంది కార్లు, మోటారు సైకిళ్ళకే పరిమితం కావడంతో ప్రస్తుతం ఆ మార్గంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొడం పట్ల వాహన దారులు ఊపిరి పీల్చుకుంటున్నారు..

పశువులకు టీకా వేయించండి

● పంచాయతీ అధ్యక్షురాలు ఉమేశ్వరి పరశురామ్



పశువుకు టీకా వేస్తున్న వైద్యుడు

కంప్లి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పశువులకు టీకా వేయించి కాలుబాయి వ్యాధి నుంచి కాపాడుకోవాలని నెంబర్ టెన్ ముద్దాపురం పంచాయతీ అధ్యక్షురాలు ఉమేశ్వరి పరశురామ్ పాడి రైతులకు సూచించారు. సోమవారం కంప్లి తాలుకా పరిధిలోని గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు టీకా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమేశ్వరి పరశురామ్ మాట్లాడుతూ సీజన్ వారీగా పశువులు వ్యాధులతో ఇబ్బంది పడుతుంటాయని, టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ బసవరాజు మాట్లాడుతూ తాలుకాలో మొత్తం 16,779 పశువులున్నాయని, అందులో గేదెలు 7,222, ఆవులు 9,557 గేదెలు ఉన్నాయన్నారు. ఇప్పటికే తాలుకా పరిధిలో ఆ గ్రామాల్లో కాలుబాయి ఆసిక మందుల్ని వేసే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, మహదేవప్ప, రాజేంద్రకుమార్, లక్ష్మీ, నవీన్, శివప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

హోసూరు జోన్

కరిలింగేశ్వర ఆలయంలో విశేష పూజలు



తలపై కొబ్బరి కాయలు కొట్టించుకుని మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

హోసూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): హోసూరు సమీపాన బడుదేపల్లి గ్రామంలో పురాతనమైన కరిలింగేశ్వర స్వామి ఆలయంలో కొత్తగా నిర్మించిన ఆలయ గోపురం ప్రవేశ ద్వారం, స్వామివారి ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. తొలుత కనకదాసునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుబ సామాజికవర్గం వారు తమ సాంప్రదాయ ఆలయంలోని ఉత్సవ దేవతలైన బీరేశ్వర కరిలింగేశ్వర, ఉజ్జిని లింగేశ్వర లక్కమ్మ దేవిని అలంకరించారు. ఆలయం చుట్టూ డప్పులు వాయించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇదే సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. అలంకరించబడిన ఎద్దులకు పూజలు చేశారు. వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో 527 వినతులు



బాలికా సంరక్షణ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

హోసూరు(కృష్ణగిరి), నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి జిల్లాలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్‌లో 527 వినతులు అందాయి. గృహ నిర్మాణ రుణం, ఉచిత కుట్టు మిషన్లు, వృద్ధాప్య పెన్షన్, రోడ్డు సౌకర్యాలు మరియు విద్యుత్ కనెక్షన్ వంటి వివిధ డిమాండ్లకు సంబంధించి ప్రజలనుంచి పిటీషన్లు వచ్చినట్టు కలెక్టర్ దినేశ్‌కుమార్ తెలిపారు. వినతులపై వివరణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ఉత్తరభారత వరద బాధితుకోసం ప్రధానమంత్రి సహాయనిధికి మాజీ సైనికుల సంక్షేమ సంఘం తరపున రూ.1.25 లక్షల చెక్కును అందచేశారు. ఇదే సందర్భంగా బాలికలను రక్షించాలని, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని అవగాహన కల్పించే బ్యానర్లను ఆవిష్కరించారు. దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏడుగురికి రూ.49,500 విలువైన వినికిడి పరికరాలు, వీల్‌చెయిర్‌లను అందచేశారు. ఆరుగురు విద్యార్థులకు రూ.28.75 లక్షల విలువైన విద్యా రుణం అందచేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సాధనకురళ్, జిల్లా కలెక్టర్ సహాయకుడు గోపు, దివ్యాంగుల సంక్షేమ అధికారి మురుగేశన్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శక్తి సుభాషిణి, బ్యాంక్ మేనేజర్ శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా స్వాధీనం.. పరారీలో నిందితుడు

హోసూరు(క్రైం), నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): హోసూరు మత్తిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఒక ఈచర్ లారీ వచ్చింది. పోలీసులు తనిఖీ చేయగా అందులో 1 టన్ను గుట్కా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు ఈచర్ లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకున్నారు. లారీలో 1 టన్ను గుట్కా, 48 పాకెట్ల మద్యం ఉదని పోలీసులు తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.



ఐచర్ వాహనంలో గుట్కాప్యాకెట్లు

కుడితిని ప్రజలకు అన్నీ కష్టాలే

● పలు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య ● వారం రోజులుగా కొళాయిల్లో రాని నీరు



ట్యాంకర్ల వద్ద నీటిని తీసుకెళ్తున్న ప్రజలు

తోరణగల్లు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కుడితిని పట్టణంలో కంప్లి రోడ్డులో ఉన్న 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం ఉర్పడిన కారణంగా శనివారం ఉదయం నుంచి పలు గ్రామాలు, పట్టణ ప్రజలు చీకట్లో గడపాల్సి వస్తోంది. మోటర్లు పని చేయకపోవడంతో కొళాయిల్లో నీరు రావడం లేదు. తాగునీటి కోసం తోరణగల్లు గ్రామం నుండి వచ్చిన ప్రైవేట్ వాహనాలలో సరఫరాచేసే మంచినీటి కోసం ప్రజలు పోటాపోటీగా పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కో బిందె నీరు రూ 10 ఒక క్యాన్ నీరు రూ 2లు ఇచ్చి కొనాల్సిన పరిస్థితి నెలకొంది. కుడితిని పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారించాల్సిన పట్టణ పంచాయతీ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సమస్య ఉందని తెలిసి ముందు జాగ్రత్త చర్యగా తాత్కాలికంగా ట్యాంకర్ల తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.

అందరి సహకారంతో కుష్ఠు నిర్మూలన

● వైద్యులతో సమీక్షలో కార్పొరేటర్ ఇబ్రహీం బాబు



మాట్లాడుతున్న కార్పొరేటర్ ఇబ్రహీం బాబు

బళ్లారి గాంధీనగర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధి ప్రాణాంతక వ్యాధి కాదని, సరైన సమయంలో వైద్యం పొందితే కుష్ఠువ్యాధి బారి నుంచి బయట పడవచ్చని డాక్టర్లు తెలుపుతున్నారని కార్పొరేటర్ ఇబ్రహీం బాబు అన్నారు. జిల్లా పాలనా మండలి, జిల్లా పంచాయతి, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఆసుపత్రి, జిల్లా వార్తా సమాచార శాఖ, కార్పొరేషన్, జిల్లా కుష్ఠురోగ నిర్మూలనా కార్యక్రమం విభాగం, మిల్లార్‌పేట ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మిలార్‌పేట వార్డు నెంబ 13లో జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలనా, సమీక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నవంబరు 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే సర్వే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఇళ్ళవద్దకు వచ్చిన సమయంలో వారికి సరైన సమాచారం ఇవ్వాలని, అవసరమైతే కుటుంబ సభ్యులు పరీక్షించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ హనుమంతప్ప మాట్లాడుతూ దేశంలో సాంక్రమిక రోగాలైన ప్లేగు, కలరా, తదితర రోగాల నిర్మూలన జరిగిందని, కుష్ఠు రోగాన్ని కూడా 2027 నాటికి సంపూర్ణంగా నివారించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ దిశలో ప్రతి ఒక్కరు కుష్ఠురోగ నిర్మూలనకు సహకరించాలని కోరారు. ప్రాథమిక దశలో చికిత్స పొందితే శాశ్వతంగా కుష్ఠురోగం నుండి బయట పడవచ్చని డాక్టర్ వీరేంద్ర కుమార్ తెలిపారు. జిల్లాలో 187327 ఇళ్ళను కుష్ఠురోగ సర్వేక్రింద ఎన్నుకున్నట్లు, అందుకు 667 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో బృందంలో ఒకరు ఆశా కార్యకర్తతలో ఒకరు పురుష స్వయం సేవకులు ఉంటారని తెలిపారు. కుష్ఠురోగ రహిత భారత కావాలని మహాత్మాగాంధీ కలలు గన్నారని, ఆయన కలలు సాకారం చేసే దిశలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఇదే సందర్భంలో కుష్ఠురోగ నిర్మూలనకు సంబంధించి పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కుష్ఠురోగ నియంత్రణ శాఖ అధికారి డాక్టర్ అబ్దుల్లా, మిల్లార్ పేట వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శోభ, బిసిలహళ్ళి నమ్మక్లీనిక్ అధికారి డాక్టర్ హరేష్, యునాని వైద్యాధికారి డాక్టర్ జైనుల్లా, జిల్లా ఆరోగ్య శిక్షణ అధికారి రుర్షిద్ బేగమ్, సీనియర్ ఆరోగ్య నిరీక్షణాధికారి ముస్తక్, ఆరోగ్య నిరీక్షణాధికారి మానప్ప, పంపయ్యలతో ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హోస్పేట్ (ఆంధ్రజ్యోతి) సకాలంలో కుష్ఠు వ్యాధికి చికిత్స అందిస్తే శ్రీరాక్ష అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య అధికారి శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 19 వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు కోసం సర్వే నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ఆరోగ్య సిబ్బంది వెళ్లి చర్మ, నరాల పరీక్షలు నిర్వహిస్తారు కుష్ఠు వ్యాధి నిర్ధారణైన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తుందని తెలిపారు. సకాలంలో చికిత్స పొందితే వైకల్యాన్ని నివారించవచ్చు అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందకు పోస్టర్లు, బ్యానర్లుతో ర్యాలీ నిర్వహించారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రెయిట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కామ్...

శకుంతలా దేవి (జయంతి)




హ్యూమన్ కంప్యూటర్‌గా పేరొందిన శకుంతలా దేవి 1929 నవంబరు 4న బెంగళూరులో జన్మించారు. రచయిత, మెంటల్ కాలిక్యులేటర్‌గా రాణించారు. 1982లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు పొందారు. చిన్నతనం నుంచే అసాధారణ ప్రతిభ కనబరిచారు. అర్థమెటిక్ ఎబిలిటీస్‌లో మైసూరు యూనివర్శిటీలో ఆమె ప్రతిభా ప్రదర్శన ఎంతో పేరొందింది. నవలలు, చిన్నకథలతోపాటు మ్యాథమ్యాటిక్స్, కుక్కింగ్, పజిల్స్, అస్ట్రాలజీపై రచనలు చేశారు. 2013 ఏప్రిల్ 21న కన్నుమూశారు. కాగా 84వ జయంతికి గూగుల్ డూడుల్ ఏర్పాటు చేసింది.

జైకిషన్ (జయంతి)




సంగీతద్వయం శంకర్-జైకిషన్ ద్వయంలో హార్మోనిస్టుగా జైకిషన్ రాణించారు. 1929 నవంబరు 4న గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు. హిందీ సినీరంగంలో తొలి సంగీత ద్వయం, 1949 నుంచి 1971 వరకు అంటే తుదిశ్వాస వరకు కలసి సాగారు. రాజ్‌కపూర్ ఫిల్మ్స్‌కు 'హౌస్ కంపోజర్స్'గా వ్యవహరించారు. 9సార్లు ఉత్తమ సంగీత దర్శకులుగా పురస్కారం, పద్మశ్రీ అవార్డు పొందారు. 1971 సెప్టెంబరు 12న జైకిషన్ కన్నుమూశారు.

శంభు మహరాజ్ (వర్ధంతి)



'పద్మశ్రీ' గ్రహీత పండిట్ శంభు మహరాజ్ 1910లో జన్మించారు. క్లాజికల్ డ్యాన్స్ కథక్‌లో గురుగా రాణించారు. లఖ్‌నవ్ భారతీయ కళా కేంద్రంలోని కథక్ నృత్య విభాగాధిపతిగా వ్యవహరించారు. ఆయన వద్ద శిక్షణ పొందిన శిష్యులు సైతం కథక్‌లో రాణించారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ గ్రహీత. ఆయన మేనల్లుడు బిర్జు మహరాజ్ కూడా కథక్‌లో పేరొందారు. శంభు మహరాజ్ 1970 నవంబరు 4న కన్నుమూశారు.

ఈఎస్ఎల్ నరసింహన్ (పుట్టినరోజు)



తమిళనాడుకు చెందిన ఈక్కాడు శ్రీనివాసన్ లక్ష్మీ (ఈఎస్ఎల్) నరసింహన్ 1945 నవంబరు 4న జన్మించా రు. 1968వ సంవత్సర ఐపీఎస్ బ్యాచ్ అధికారి. 12 ఏళ్ల గవర్నర్‌గా పని చేసి రికార్డు సృష్టించారు. మద్రాస్ లా కళాశాల నుంచి డిగ్రీ పట్టా అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి గవర్నర్ ఆయనే. అంతకుమునుపు ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా వ్యవహరించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా, మాస్కోలోని ఇండియన్ ఎంబసీకి 1981 నుంచి 1984వరకు తొలి సెక్రటరీగా వ్యవహరించారు. ప్రస్తుతం రిటైరై సొంత ప్రాంతం చెన్నైలో నివసిస్తున్నారు.

సాంస్కృతిక నగరి 'గ్రేటర్' కావాలి: సీఎం

బెంగళూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక నగరి మైసూరు 'గ్రేటర్' కావాలని సీఎం సిద్దరామయ్య ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన మైసూరు పాలికె కార్యాలయంలో ఇదే తొలిసారిగా గ్రేటర్ మైసూరు సభ జరిగింది. సోమవారం ఏర్పాటైన సమావేశంలో సీఎం మాట్లాడుతూ మైసూరు నగర ఘనత, సంస్కృతికి భంగం కలగరాదన్నారు. బెంగళూరు నగరంలో మాదిరిగా ట్రాఫిక్ సమస్య, యూజీడీ, ఫుట్‌పాత్, తాగునీరు, ఎస్‌టీపీలు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా యంత్రాంగం శాస్త్రీయంగా బ్లూప్రింట్ సిద్ధం చేసి అమలు చేయాలన్నారు. వచ్చే 15-20ఏళ్ల లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హెచ్‌సీ మహదేవప్ప, నగరాభివృద్ధి మంత్రి బైరతి సురేశ్, ఎమ్మెల్సీ యతీంద్ర, చామరాజనగర ఎంపీ సునిల్‌బోస్, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్వీర్‌సేఠ్, జీటీ దేవేగౌడ ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



మైసూరు పాలికెలో గ్రేటర్ సభలో సీఎం తదితరులు

రోడ్లను బాగు చేయాలని వినతి

దొమ్మసంద్ర, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆనేకల్-చందాపుర రోడ్డు గుంతలు, దుమ్ముతో ఉన్నాయని, చందాపుర సర్కిల్‌నుంచి సూర్యసిటీ మెయిన్ ఎంట్రెన్స్ వరకు రోడ్డుకు ఇరువైపులా దెబ్బతిన్నాయని జాతీయ పురస్కార విజేత డాక్టర్ చిన్నప్ప వై చిక్కహాగడె ఆరోపించారు. ఈమేరకు ప్రజాపనులశాఖ సహా యక కార్యవర్గ అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చందాపుర సర్కిల్ నుంచి ఆనేకల్ పట్టణానికి ప్రధాన రహదారి పూర్తిగా నాశనమైందని, ఇటీవలి రోజుల్లో దుమ్ము కారణంగా ప్రజలు, పాదచారులు, ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే రోడ్లను బాగు చేయాలని, నాణ్యత పాటించాలని కోరారు. అంతవరకు దుమ్ము రేగకుండా రోజుకు నాలుగైదుసార్లు నీరు చల్లాలని కోరామన్నారు.



ఫిర్యాదు చేస్తున్న డాక్టర్ చిన్నప్ప వై చిక్కహాగడె

బాబురెడ్డికి ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న అభిమానులు

బాగేపల్లి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తాలూకా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జడ్పీ మాజీ సభ్యుడు జీవీ బాబురెడ్డి భావచిత్రానికి పట్టణంలోని అభిమానులు స్మరించారు. సోమవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్నదానం నిర్వహించారు. పురసభ మాజీ సభ్యుడు శ్రీనివాస అప్పయ్యబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు జీవీ బాబురెడ్డి కాంగ్రెస్ నేతలు ఆర్ఎల్ జాలప్ప, ఏ చౌడరెడ్డి, గుండూరావ్ వంటి వారితో సత్సంబంధాలు కలిగి ఉండేవారన్నారు. పార్టీ బలోపేతం కావడానికి కృషి చేశారన్నారు. చిన్నవయస్సులోనే షిర్డీసాయిబాబా మందిర నిర్మాణానికి కృషి చేశారన్నారు. ఇటీవల కన్నుమూసినా పార్థివదేహాన్ని కోలారు జాలప్ప ఆసుపత్రికి దానం ఇచ్చి సార్థకత చేసుకున్నారన్నారు. పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యా సంస్థ సంస్థాపకులు మిర్జా అలిబకర్, స్టేట్‌బ్యాంకు ఆఫ్ మైసూరు రిటైర్డు మేనే జర్ రామకృష్ణప్ప, సర్దార్‌బాషా, మల్లసంద్ర అశ్వత్థప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణలో ఉత్సాహంగా కన్నడ రాజ్యోత్సవం

బెంగళూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నగరంలోని బనశంకరి మూడో స్టేజ్‌లోగల శ్రీకృష్ణ గ్రూప్ విద్యాసంస్థల ప్రాంగణంలో సోమవారం 70వ కన్నడ రాజ్యోత్సవం ఉత్సాహంగా సాగింది. సంస్థాపక అధ్యక్షులు రుక్మాంగద నాయుడు ముఖ్యులుగా పాల్గొన్నారు. విజయ కళాశాల ప్రాధ్యాపకులు డాక్టర్ వాదిరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కన్నడ భాష సాహిత్యం గురించి స్ఫూర్తిదాయకంగా వివరించారు. అనుప్ యాదవ్, దుబాయ్ రేజిస్ట్రార్ ఇన్‌స్టిట్యూట్‌లో మార్గదర్శకులు అపూర్వ శౌర్య, అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ శార్జ్ యూనివర్సిటీకి చెందిన జసింత నూరాన, అక్షన పర్వీన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యం, గాయనం, వచనం, భాషణల ద్వారా సభికులను అలరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కుమారి, డాక్టర్ చౌడయ్య, జయశీల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



వేడుకల ప్రారంభంలో రుక్మాంగద నాయుడు తదితరులు

సోమేశ్వర ఆలయంలో విశేష పూజలు

ముళబాగిలు, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురాణ ప్రసిద్ధ మైన ప్రసన్న సోమేశ్వర దేవాలయంలో కార్తీక మాసం రెండో సోమవారం పురస్కరించుకుని పలు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం మూలవిరాట్టుకు పంచామృ తాభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పుష్పా లంకరణ చేశారు. పార్వతీదేవి, గణపతి, బాలసుబ్రమణ్యస్వామి, చాముం డేశ్వరి ఇతర దేవతామూర్తులకు పూజలు చేశారు. ఆలయ అర్చకులు రామనాథ్ దీక్షిత్ నేతృత్వంలో పూజాకైంకర్యాలు సాగాయి. ప్రత్యేకించి బాలసుబ్రమణ్యస్వామి గంధం అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.



అలంకరణలో బాలసుబ్రహ్మణ్యస్వామి

అక్షయకల్ప నుంచి ప్రొటీన్ పాలు

బెంగళూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఉత్పత్తుల రంగంలో తనదైన గుర్తింపు పొందిన అక్షయకల్ప నుంచి సరికొత్తగా ఎక్కువ ప్రొటీన్‌పాలను విడుదల చేసింది. ఇప్పటికే పన్నీర్, వేరుశనగ, రాగి ఆధారిత తినుబండారాలను పరిచయం చేసిన సంస్థ తాజాగా పాల రంగంలోకి అడుగు పెట్టింది. కంపెనీ సంస్థాపకులు, సీఈఓ శశికుమార్ నగరంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సహజసిద్ధమైన ప్రొటీన్‌పాలు అందచేస్తున్నామన్నారు. ప్రతి 250 ఎంఎల్ పాలలో 25 గ్రాముల ప్రొటీన్ లభిస్తుందన్నారు. ఆహారరంగంలో తమ సంస్థ ఏడాదిలో రూ.550కోట్ల లక్ష్యం కలిగినట్టు తెలిపారు.



మీడియాతో శశికుమార్

ఒంటరి ఏనుగు అడవులకు మళ్లింపు



కార్యాచరణలో పాల్గొన్న సిబ్బంది

బంగారపేట, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని కామసముద్ర హోబళి సరిహద్దు గ్రామాలలో నాలుగురోజులక్రితం కనిపించిన ఒంటరి ఏనుగును ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు, సిబ్బంది తిప్పిపంపారు. బాణాసంచా కాల్చి బూదికోటె హోబళి దిన్నూరు, మూతనూరు దట్టమైన అడవులలోకి మళ్ళించారు. అక్కడనుంచి తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి, హోసూరు అటవీశాఖ అధికారులతో కార్యాచరణ జరిపి తమిళనాడులోని దట్టమైన అటవీప్రాంతానికి మళ్లించారు. పంటల పొలాలకు ఇబ్బంది లేకుండా కార్యాచరణ కొనసాగిందన్నారు. అటవీశాఖ సిబ్బంది కార్యవైఖరిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

హాయిగా.. అలా..



చిన్నారి వినోదం


నిండుకుండలా సీబీఆర్

ఆహ్లాదం పంచుతున్న పరిసరాలు

పెరుగుతున్న సందర్శకుల తాకిడి



నిండుకుండలా రిజర్వాయర్



సీబీఆర్



సేద తీరుతున్న సందర్శకులు



రిజర్వాయర్ పైభాగాన ఉన్న పూల మొక్కలు



సందర్శకుల వాహనాలు

తాడిమర్రి మండల సరిహద్దులోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నిండుకుండలా తొణికిసలాడుతోంది. శ్రీసత్యసాయి జిల్లాలోని రిజర్వాయర్ పరిసరాలు కనువిందు చేస్తున్నాయి. గెస్ట్ హౌస్, పార్కులో పరచుకున్న పచ్చదనం, బోటింగ్‌తో పర్యాటకులు పరవశించిపోతున్నారు. సీబీఆర్ అందాలను వీక్షించేందుకు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. కుటుంబికులు అంతా వచ్చి.. బోటింగ్, పార్కులోనే భోజనాలు చేస్తూ రోజంతా ఆహ్లాదంగా గడుపుతున్నారు. డ్యాం దిగువ భాగంలో సాగుచేసిన అరటి, వరి పంటలు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. డ్యాం పైభాగంలో గేట్ల చుట్టూ ఉన్న దిమ్మెలకు రంగులు వేయడంతో చూడటానికి అందంగా కనిపిస్తున్నాయి. గండికోట రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చిన నీటికి వైవీఆర్ ప్రాజెక్టు నుంచి చేరుతున్న నీరు తోడవడంతో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నీటి మట్టం 9.3 టీఎంసీలకు చేరుకుంది. డ్యాం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.8 టీఎంసీలకు చేరువైంది.

- తాడిమర్రి, ఆంధ్రజ్యోతి

రాజ్యోత్సవ పురస్కార గ్రహీత వీణ ఓబళయ్య కన్నుమూత



ఓబళయ్య (ఫైల్)

దొడ్డబళ్లాపుర, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని సింపాడిపుర గ్రామానికి చెందిన వీణ తయారీదారుడు, 2025 వార్షిక కర్ణాటక రాజ్యోత్సవ పురస్కర గ్రహీత పెన్న ఓబళయ్య (105) ఆదివారం అర్ధరాత్రి కన్నుమూశారు. సీఎం సిద్ద రామయ్య 'ఎక్స్' ద్వారా సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి దుఃఖాన్ని భరించే శక్తి ఇవ్వాలన్నారు. వీణ తయారు చేయడమే కాక వీణావాదనలోనూ ఓబళయ్య పేరొందారు. ఆసక్తి కల్గినవారికి వీణావాదన నేర్పించేవారు.

కరవే ఆధ్వర్యంలో రాజ్యోత్సవాలు

బాగేపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులో ఆంధ్రప్రదేశ్ సరిహద్దున స్వాగత తోరణం నుంచి కరవే ఆధ్వర్యంలో కన్నడ రాజ్యోత్సవం సోమవారం ఆచరించారు. లారీ, టెంపో డ్రైవర్లకు మిఠాయిలు పంపిణీ చేశారు. కన్నడమాత భువనేశ్వరిదేవికి నినాదాలు చేశారు. కరవే తాలూకా అధ్యక్షుడు, పురసభ నామినేటెడ్ సభ్యుడు కేఎన్ హరీశ్ కన్నడబావుటాను ఎగురవేశారు. కార్యక్రమంలో కరవే తాలూకా ఉపాధ్యక్షుడు అలీమ్, చిన్ను, జిల్లా కార్యదర్శి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



సంబరంలో కరవే కార్యకర్తలు తదితరులు

మహానగర పాలన గడువుపై గందరగోళం

రాయచూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : నగరసభగా ఉండి అనంతర కాలం మహానగర పాలికగా అప్‌గ్రేడేషన్ పొందిన పాలక మండలి పదవి కాలం పై సందిగ్ధత నెలకొంది. గతంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు నగరసభ పాలన గడువు ముగిసిపోయిందంటు సోషల్ మీడియాలో సోమవారం వైరల్‌గా మారింది. దీని పై ప్రజలు ఒకవైపు చర్చించుకుంటుండగానే మహానగర పాలిక అధ్యక్షురాలు నరసమ్మ మాడగిరి ఎదావిధిగా తమ విధులకు హాజరై నిత్య కార్యకలాపాలను కొనసాగించారు. అదే సమయంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి న్యాయస్థానాల్లో వివాదాలు నెలకొన్న నేపథ్యంలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల రాయచూరు-యాదగిరి నగరసభల పదవి కాలం పొడగించే కాలం ఉందని ప్రస్తుతం ఉన్న పాలక మండలి ఎదావిధిగా కొనసాగుతుందంటు మరికొంతమంది అంటున్నారు.

నకిలీ దందా..!

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నకిలీ బర్త్ సర్టిఫికెట్ల దందా జోరుగా సాగుతోంది. నిబంధనల మేరకు వెళ్తే ఆలస్యం అవుతుందన్న కారణంతో కొందరు ప్రజలు భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులను ఊహించలేక ఈ నకిలీ సర్టిఫికెట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. సంబంధిత అధికారులు ఉదాశీనంగా వ్యవహరించడం వల్లే నకిలీ బర్త్ సర్టిఫికెట్ల జారీ యథేచ్ఛగా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అంతా ఫేకే..

ప్రభుత్వ నిబంధనల మేరకు సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ లింకులో బర్త్ సర్టిఫికెట్లు అందుతాయి. ఇలాంటి వెబ్‌సైట్ల ద్వారా కొందరు కేటుగాళ్లు నకిలీ బర్త్ సర్టిఫికెట్లు ఇస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంతో పాటు రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, మడకశిర, పెనుకొండ తదితర ప్రాంతాల్లోని పలువురు నెట్‌సెంటర్లలో ఈ ఫేక్ వెబ్‌సైట్లతో నకిలీ సర్టిఫికెట్లను బయటికి తీస్తున్నట్లు సమాచారం. పలు ఆస్పత్రుల నుంచి తెచ్చుకున్న పుట్టిన తేదీ పత్రంతో ఆన్‌లైన్‌లో అప్లై చేసి నిమిషాల్లో బర్త్ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. వీటివల్ల భవిష్యత్తులో జరిగే నష్టాన్ని ఊహించలేని సామాన్య జనం సులువుగా సర్టిఫికెట్లు చేతికొస్తున్నాయనే అభిప్రాయంతో వేలాది రూపాయలు కేటుగాళ్లకు ఇచ్చి తెచ్చుకుంటున్నారు. ఒక్కో బర్త్ సర్టిఫికెట్ కోసం రూ. 2 వేల నుంచి రూ. 5 వేల వరకూ వసూలు చేస్తున్నట్లు సమాచారం.

ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో..

ప్రభుత్వ సర్వజనాస్పత్రి, పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జనన ధ్రువీకరణ పత్రాల నమోదు దందా గుట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా ఆస్పత్రుల్లో జన్మించకపోయినా... జన్మించినట్లు అప్పటికప్పుడు సర్టిఫికెట్లను అందిస్తున్నారు. ఈ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు కిందిస్థాయి సిబ్బంది ద్వారా రూ.2 వేల నుంచి రూ. 3వేల వరకూ వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వాస్పత్రిలో కొందరు సిబ్బంది సంబంధిత వైద్యులతో సంతకం, సీల్ వేయించుకొని ఒక్కో సర్టిఫికెట్ (తాత్కాలిక పత్రం) అందించేందుకు రూ.వెయ్యి వరకూ వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఆయా ఆస్పత్రుల్లోని జననాల రికార్డులను పరిశీలిస్తే ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం బయట పడే అవకాశం ఉంది. కర్నూలు జిల్లాకు చెందిన ఓ వివాహితకు జనన ధ్రువీకరణ పత్రంలో వయస్సు మార్పు చేసుకునేందుకు గుంతకల్లు ప్రభుత్వాస్పత్రిలో ఓ వైద్యుడు సర్టిఫికెట్‌ను ఇచ్చాడు. అది చెల్లుబాటు కాకపోవడంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జన్మించినట్లు సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఈ తతంగానికి రూ. 5వేలు గుంజినట్లు సమాచారం. ఇలా జిల్లాలో కోకొల్లలు జరుగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆధార్ సెంటర్ల ఐడీలు బ్లాక్

ఫేక్ బర్త్ సర్టిఫికెట్లతో ఆధార్‌లో మార్పులు చేసుకునేందుకు వచ్చే వారితో కొన్ని ఆధార్ సెంటర్ల ఐడీలు బ్లాక్ అవుతున్నట్లు పలువురు సెంటర్ నిర్వాహకులు వాపోతున్నారు. ఆధార్‌లో పుట్టిన తేదీని మార్పు చేసేందుకు కొందరు నకిలీ బర్త్ సర్టిఫికెట్లను తీసుకురావడం, అవి ఫేక్ అని తెలియని కొందరు ఆధార్ సెంటర్ నిర్వాహకులు వాటిని అప్‌లోడ్ చేస్తున్నారు. యుడాయ్ నిబంధనల మేరకు వెరిఫికేషన్ జరిగే సమయంలో అవి ఫేక్ అని తేలడంతో యుడాయ్ సంస్థ ఆధార్ సెంటర్ల ఐడీలను బ్లాక్ చేస్తోంది. ఫలితంగా నానా అవస్థలు పడి మళ్లీ ఐడీలు తెచ్చుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జడ్పీలోని ఆధార్ సెంటర్‌లో ఈ నకిలీ సర్టిఫికెట్ల బాగోతం బట్టబయలైంది.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



రెండో స్థానంలో నిలిచిన అనంతపురం జట్టు

ఉరవకొండ, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఉరవకొండ ఎంఈఓ రమాదేవి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఏపీ స్కూల్ గేమ్స్‌లో భాగంగా రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలు నిర్వహించారు. పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో అండర్ -19 బాలురు, బాలికల విభాగంలో అనంతపురం, కృష్ణా జిల్లాలు తలపడగా కృష్ణా జిల్లా జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో అనంతపురం, కృష్ణా జిల్లాలు తలపడగా కృష్ణా జిల్లా జట్టు విజయం దక్కించుకుంది. అండర్-14 విభాగంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జట్లు తలపడగా.. తూర్పు గోదావరి విజయం సాధించింది. బాలికల విభాగంలో నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాల జట్లు తలపడగా.. నెల్లూరు విజయం సాధించింది. గెలుపొందిన క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, సత్యనారాయణ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మారుతి ప్రసాద్, పీఈటీలు రాఘవేంద్ర, నాగరాజు, నాగేంద్ర, హలీమా, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

స్థిరాస్తికి రక్షణ ఏదీ?

● సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి దందా ● ఇష్టారాజ్యంగా డబుల్ రిజిస్ట్రేషను

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. ఒకరి పేరుతో ఉన్న ఆస్తిని సరైన ఆధారాలు లేకుండా నకిలీ డాక్యుమెంట్లు, తప్పుడు పత్రాలతో సంబంధం లేని వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఇందుకుగాను సబ్‌రిజిస్ట్రార్లకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టజెపుతున్నారు. డబుల్ రిజిస్ట్రేషన్ చెల్లకపోయినా రద్దు చేసే అవకాశం లేకపోవడంతో వారు రెచ్చిపోతున్నారు. కనీసం బేరానికి వచ్చి అయినా ఎంతో కొంత ముట్టజెబుతారనో.. లేక మొత్తం ఆస్తి అంతా తమ వశమవుతుందనో కొందరు బరితెగిస్తున్నారు. ఈ విషయంలో రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఏమీ చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో అసలైన హక్కుదారులు బాధితులుగా మారి గగ్గోలు పెడుతున్నారు.

డబుల్ రిజిస్ట్రేషన్లలో కొన్ని...

● అనంతపురానికి చెందిన నాగమణి హౌసింగ్ బోర్డు సమీపంలోని రూ.60లక్షల విలువైన ఇంటిని ఓ వ్యక్తికి విక్రయించింది. సంబంధిత ఆస్తి రిజిస్ట్రేషన్ ఎనీవేర్ కింద ధర్మవరం సబ్‌రిజిస్ట్రార్ చేశారు. అదే ఆస్తిని ఆ మహిళ తన సమీప బంధువుకు విక్రయించింది. ఇందులో గమ్మతేమిటంటే... ఆ ఆస్తికి ధర్మవరంలో రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రారే బదిలీపై అనంతపురం వచ్చారు. ఇక్కడ కూడా ఆయనే రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంపై బాధితుడు రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్, డీఐజీలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది.

● అనంతపురం నగరంలోని సాయినగర్‌లో ఉన్న రూ.1.3కోట్ల ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ విషయంలో వివాదం నెలకొంది. ఆరో క్రాస్‌లోని రెండు దుకాణాలను యజమాని ప్రదీప్ తొలుత 2004లో డాక్టర్ షరీఫ్‌కు విక్రయించాడు. ఇదే ఆస్తిని ప్రదీప్ 2005లో శివశంకర్ అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ విషయంపై షరీఫ్ భార్య రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దీనిపై తామేమీ చేయలేమని చెప్పారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రిజిస్ట్రేషన్ రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.

● అనంతపురం రూరల్ మండలం నారాయణపురంలో కృష్ణ, అనసూయ దంపతులకు చెందిన భూమిని మరొకరి పేరుతో డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారు. దీనికి అనంతపురం రామ్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వేదికైంది. కనగానపల్లి మండలం ముత్తువకుంట్లకు చెందిన ముకుందనాయుడు, పద్మగీత దంపతుల పేర్లతో 1.18 ఎకరాలు డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు.

● బుక్కరాయసముద్రం మండలంలోని ఓ గ్రామంలో రూ.3కోట్ల విలువైన 1.10ఎకరాల భూమి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ భూమికి సంబంధించి ఇరువర్గాలు కోర్టుకెక్కాయి.

● అనంతపురం చుట్టుపక్కల ప్రాంతాల పరిధిలో పాపంపేటలో 29ఎకరాలతో పాటు కొన్ని భూములు జీపీ పేరుతో చేయించుకున్న వాటిని డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారనే ఆరోపణలున్నాయి.

● ఉమ్మడి జిల్లాల పరిధిలో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోనూ డబుల్ రిజిస్ట్రేషన్లు చేయించినట్లు సమాచారం. అయితే బాధితులు బయటకు రాకపోవడంతో, విషయాలు వెలుగు చూడక సంబంధిత సబ్ రిజిస్ట్రార్లు సేఫ్ అయ్యారనే విమర్శలు ఉన్నాయి.

పైసలిస్తే చాలు...

భూముల విలువ రూ.కోట్లకు చేరడంతో వాటిపై కొందరు రాజకీయ నాయకుల కళ్లు పడుతున్నాయి. పరిస్థితి ఏమాత్రం అనుకూలించినా ఆ భూమిని సొంతం చేసుకుంటున్నారు. అసైన్డ్ భూముల నుంచి ప్రైవేట్ భూముల వరకు వేటినీ వదలడం లేదు. ఎవరు అధికారంలో ఉంటే వారు తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు. అధికారపార్టీ నాయకుల ఆశీస్సులున్న కొందరు రియల్టర్లు ఇలాంటి వ్యవహారాలు చక్కదిద్దుతున్నారు. రూ.5కోట్ల నుంచి రూ.10కోట్ల విలువ చేసే భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి. కొన్ని వివాదాస్పద భూములను రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్‌రిజిస్ట్రార్లు, ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్లకు పెద్ద మొత్తంలో ఇవ్వడానికి వెనుకాడటం లేదు.

చేతులెత్తేస్తున్న అధికారులు

డబుల్ రిజిస్ట్రేషన్‌లపై ఆ శాఖ ఉన్నతాధికారులు చేతులెత్తేస్తున్నారు. ఎవరైనా బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఈ విషయంలో తామేమీ చేయలేమని స్పష్టం చేస్తున్నారు. కోర్టులో తేల్చుకోవాల్సిందేనంటూ సలహాలిస్తున్నారు. డబుల్ రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసే పవర్ ఎవరికీ ఇవ్వకపోవడంతో అనేక భూ సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. కలెక్టర్‌కు అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసే అధికారం ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ ఇప్పటివరకు ఉత్తర్వులు వెలువడలేదు. రిజిస్ట్రేషన్ రద్దు చేసేవారు లేకపోవడంతో బాధితులు మరింత ఆందోళన చెందుతున్నారు. కొందరు కోర్టుమెట్లెక్కుతుంటే మరికొందరు అవతలి వర్గానికి ఎంతో కొంత ముట్టజెప్పి వివాదాన్ని పరిష్కరించుకుంటున్నారు.

నిత్యం వివాదాలే..

జిల్లాలో కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిత్యం వివాదాలే కొనసాగుతున్నాయి. అనంతపురం, అనంతపురం రూరల్, కళ్యాణదుర్గం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు వివాదాలుగా చిరునామా నిలుస్తున్నాయి. తాజాగా కళ్యాణదుర్గం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో అక్కడే సస్పెండైన సబ్‌రిజిస్ట్రార్ రామ్మోహన్‌ను నియమించారు. వైసీపీ హయాంలో చెన్నేకొత్తపల్లి ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా ఉన్న అనిల్ ప్రభుత్వ భూములు, ఇతర వివాదాస్పద భూముల్లో జోక్యం చేసుకుని ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేయించారు. ఇలాంటి సీనియర్ అసిస్టెంట్‌ను ప్రస్తుతం అనంతపురం రూరల్ ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించడం వివాదాస్పదమైంది. అనంతపురం రూరల్ పరిధిలో విలువైన భూములు ఉండటంతో కొందరు ఆందోళన చెందుతున్నారు. తాజాగా నిత్యం ఆరోపణలు వినిపించే చిలమత్తూరుకు చెందిన రెండు డాక్యుమెంట్లు అనంతపురం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనీవేర్ కింద చేసినట్లు తెలిసింది. లింకు డాక్యుమెంట్లు లేకుండానే కొన్ని రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. ఇక్కడున్న ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ టీజీ రెడ్డి పది రోజులుగా సెలవులోకి వెళ్లడంపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రామ్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇద్దరు రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లు ఉండాల్సి ఉండగా ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ ఇస్మాయిల్ మాత్రమే పనిచేస్తున్నారు. ఈ యనేమో 'నేను ఒత్తిళ్లతో పని చేయలేను. వెళ్లిపోతాను' అంటుంటారు. కానీ అధికారులేమీ మాట్లాడారు. రామ్‌నగర్, రూరల్ పరిధిలో రోజూ ప్రతి డాక్యుమెంట్‌కు రూ.1500ల నుంచి రూ.2వేలు వసూలు చేస్తున్నారు. అలా ఒక్కో కార్యాలయంలో ప్రతి రోజూ రూ.50వేల నుంచి రూ.75వేల చొప్పున ప్రైవేట్ సిబ్బందితోనే ఆ ఇన్‌చార్జ్‌లకు వెళ్తున్నాయట. ఈ రెండు కార్యాలయాల్లో ప్రైవేట్ సిబ్బంది పెత్తనమే నడుస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

రద్దు చేసే పవర్ లేదు



డబుల్ రిజిస్ట్రేషన్‌లపై పలు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికే రామ్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేశాం. డబుల్ రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను రద్దు చేసే పవర్ ఎవరికీ లేదు. ఏదైనా ఆస్తి లేదా భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు ఈసీ చెక్ చేసుకోవాలి. సబ్ రిజిస్ట్రార్లు ఎవరైనా డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తే చర్యలు తప్పవు.

-భార్గవ్, జిల్లా రిజిస్ట్రార్, అనంతపురం

చల్లగా ఉండండి సారూ..!



కలెక్టర్‌ను సత్కరిస్తున్న అర్జీదారుడు రాజశేఖరప్ప

భూ సమస్యను పరిష్కరించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను గోరంట్ల మండలం బూదిలి గ్రామానికి చెందిన అర్జీదారుడు రాజశేఖరప్ప సోమవారం ఘనంగా సత్కరించారు. పుట్టపర్తిలోని కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు శాలువా కప్పి, పూల మాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్వే నంబరు 153లో ఉన్న 1.75 ఎకరాల భూమిని 1942 నుంచి రాజశేఖరప్ప సాగు చేసుకుంటున్నారు. 2022లో స్థానిక రెవెన్యూ అధికారులు ఆ భూమికి ఇతరుల పేరుతో 1బీ, అడంగల్ 1 తయారు చేశారు. బాధితుడు అప్పటి నుంచి గోరంట్ల తహసీల్దారు కార్యాలయం, కలెక్టరేట్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. గత నెల 13న కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను కలిసి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్.. తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆర్డీఓ, తహసీల్దార్‌ను ఆదేశించారు. విచారించిన అధికారులు, ఆ భూమి రాజశేఖరప్పకే చెందుతుందని తేల్చారు. భూమిని ఆయన పేరిట రికార్డులలోకి ఎక్కించారు. తన పని జరిగిపోయిందిలే అని ఆ 87 ఏళ్ల పెద్దాయన అనుకోలేదు. తనకు మంచి చేసిన జిల్లా సర్వోన్నతాధికారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంచి చేసిన అధికారులను జనం ఎంతగా గౌరవిస్తారో చెప్పేందుకు ఇది ఒక ఉదాహరణ.

- ఆంధ్రజ్యోతి, పుట్టపర్తి టౌన్

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★


కథే ఈ సినిమాకు హీరో



దేవన్


దేవన్ కథా నాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన సినిమా 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం' అనేది ఉపశీర్షిక. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్. జ్యోత్స్న జి నిర్మిస్తున్నారు. ఈ నెల 7న సినిమా విడుదలవుతున్న సందర్భంగా దేవన్ మీడియాతో ముచ్చటించారు. 'ఇదో సూపర్ నేచురల్ లవ్‌స్టోరీ. కొత్తదనంతో నిండిన ఈ కథను నిర్మాతలకు వినిపించగానే ఓకే చేశారు. కృష్ణుడు ఒక ప్రేమ కథలో తన లీలలు ఎలా చూపిస్తారనేది ఆసక్తికరంగా చూపిస్తున్నాం. మనుషులు ఎలాగూ గడిచిపోయిన కాలాన్ని తిరిగి తీసుకురాలేరు. దైవత్వంతో ఆ కాలాన్ని తిరిగి తీసుకురావడమే చిత్ర కథాంశం. కృష్ణతత్వాన్ని అందరికీ మరింత బాగా అర్థమయ్యేలా ఇందులోని సన్నివేశాలు ఉంటాయి. కథే ఈ సినిమాకు హీరో. ప్రేమలోని గొప్పదనాన్ని అందంగా ఆవిష్కరిస్తుందీ చిత్రం. భీమ్స్ సిసిరోలియో సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. చిత్రం అన్ని వర్గాల వారినీ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు.

నటుడిగా యాభై ఏళ్లు.. 22న భారీ వేడుక!




విలక్షణ నటుడు డాక్టర్ మోహన్‌బాబు నటుడిగా పరిచయమై ఈ ఏడాదికి యాభై ఏళ్లు. ఆయన హీరోగా నటించిన తొలి చిత్రం 'స్వర్గం నరకం' 1975 నవంబరు 22న విడుదల అయింది. ఈ అసాధారణ ప్రయాణాన్ని గౌరవించుకునే క్రమంలో ఈ నెల 22న 'ఎంబీ 50.. ఏ పెర్ల్ నైట్ ట్రిబ్యూట్' అనే పేరుతో ఓ భారీ వేడుకను మంచు విష్ణు నిర్వహించనున్నారు. 'దిగ్గజ నటుడిని, భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొనేలా ఈ ఈవెంట్ ఉంటుందని మంచు విష్ణు చెప్పారు. ఎలాంటి సినిమా నేపథ్యం లేకపోయినా ఒంటరిగా సినీ ప్రయాణం మొదలు పెట్టి, తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకుని విలక్షణ నటుడిగా ఎదిగిన మోహన్‌బాబు ఎదిగిన జర్నీ గురించి అందరికీ మరోసారి వివరించి చెప్పనున్నారు. ఈ వేడుక పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని మంచు విష్ణు చెప్పారు.

ఉత్తమ నటుడిగా మమ్ముట్టి రికార్డ్!



సోమవారం ప్రకటించిన కేరళ ఫిల్మ్ అవార్డ్స్‌లో మలయాళ చిత్రరంగ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఏడోసారి ఉత్తమ నటుడిగా ఎన్నికై అరుదైన రికార్డ్ నెలకొల్పారు. నటుడు ప్రకాశ్‌రాజ్ అధ్యక్షతన ఏర్పాటైన ఏడుగురు సభ్యులున్న జ్యూరీ కమిటీ అవార్డులను ఎంపిక చేసింది. త్రిసూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కేరళ మంత్రి షాజీ చెరియన్ అవార్డుల వివరాలు వెల్లడించారు. 'భ్రమయుగం' చిత్రంలో నటించిన మమ్ముట్టి ఉత్తమ నటుడిగా ఎన్నికయ్యారు. ఉత్తమ చిత్రంగా 'మంజుమ్మల్ బాయిస్' ఎన్నికైంది. ఉత్తమ దర్శకుడు అవార్డ్ సహా మొత్తం ఎనిమిది అవార్డులతో ఈ సినిమా సత్తా చాటింది. ఉత్తమ నటుడిగా తను మరోసారి ఎన్నిక కావడంపై మమ్ముట్టి వ్యాఖ్యానిస్తూ 'ఇదో ప్రయాణం.. రకరకాల వ్యక్తులతో కలిసి చేసే సుదీర్ఘ ప్రయాణం. ఇక్కడ పోటీ అనే పదానికి తావు లేదు' అని అన్నారు.

రాకెట్‌కు బాహుబలి పేరు - రాజమౌళి హర్షం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) ఇటీవలె ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ రాకెట్‌కు దాని బరువు, సామర్థ్యానికి తగ్గట్టుగా 'బాహుబలి' అనే పేరు పెట్టడంపై దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి హర్షం వ్యక్తం చేశారు. 'దేశానికి గర్వకారణమైన క్షణం ఇది. మా సినిమా టైటిల్‌తో ఉన్న రాకెట్ ఇంత గొప్ప విజయాన్ని సాధించడం మాకు చాలా ఆనందాన్నిచ్చింది' అని ఇస్రో శాస్త్రవేత్తలను రాజమౌళి అభినందించారు.

సినిమా టిక్కెట్‌ల వివాదంపై సుప్రీం స్టే

మల్టీప్లెక్స్‌లలోని సినిమా టిక్కెట్‌లకు ఆడిట్ చేసే విధంగా రికార్డులను నిర్వహించాలని కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఏకరూప టిక్కెట్ విధానాన్ని (రూ.200 + జీఎస్టీ) ప్రశ్నిస్తూ హొంబలె ఫిల్మ్, మల్టీప్లెక్స్‌ల సంఘం హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు సింగిల్ జడ్జి మధ్యంతర స్టే ఇచ్చారు. ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సెప్టెంబరు 30న 'ఆడిట్ చేసే విధంగా రికార్డులను నిర్వహించాలి' అని ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం టిక్కెట్ ధరలపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్‌కు రూ.100 వసూలు చేస్తున్నారని, ఇప్పటికే థియేటర్లకు వచ్చే వారి సంఖ్య తగ్గుతోందనీ, మరింత సహేతుకంగా ధరలను నిర్ణయించాలని, లేకపోతే హాళ్లు ఖాళీగా మారిపోతాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

మన జీవితాలకు వర్తించేలా ఉంటుంది

'దసరా', 'దియా' చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న దీక్షిత్ శెట్టి నటించిన తాజా చిత్రం 'ద గర్ల్‌ఫ్రెండ్'. రష్మిక కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్‌మెంట్స్ బేనర్లపై ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈ నెల 7న చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను మీడియాతో ముచ్చటించారు దీక్షిత్ శెట్టి. 'దసరా' సినిమాలో నేను పోషించిన పాత్ర నచ్చి, 'ది గర్ల్‌ఫ్రెండ్'లో నటిస్తారా అని దర్శకుడు రాహుల్ రవీంద్రన్ అడిగారు. ఆయన చెప్పిన స్ర్కిప్ట్ నచ్చి వెంటనే అంగీకరించాను. ఇందులో నా పాత్ర పేరు విక్రమ్. నా పాత్ర తీరుతెన్నులు ఎలా ఉంటాయి అనేది చాలా క్లియర్‌గా వివరించేవారు రాహుల్. నా పాత్రకు కొన్ని నెగెటివ్ షేడ్స్ ఉంటాయి. ఇప్పటిదాకా మనం చూసిన ప్రేమకథలన్నీ ఒక తరహాలోనే సాగుతుంటాయి. ప్రేమకథని మరో కోణంలో ఆవిష్కరించే చిత్రమిది. మనందరి జీవితాలకు వర్తించేలా సినిమా ఉంటుంది' అని తెలిపారు.



దీక్షిత్ శెట్టి